31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 24 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8

## డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం

- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,సెప్టెంబర్ 23 :** డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసమని, దీనిని ఎవరూ నమ్మవద్దని, డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం,వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నామని చూపించడం,డబ్బులు బదిలీ చేస్తే తప్పించు కుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి నేరాలను 2లో



















# దేవ్ జీ వర్సెస్ సోనుదాదా!

## సాయుధ పోరాటమా ? విరమణా ? మావో నేతల్లో విభేదాలు

**జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్, 23 :** సుదీర్ఘ కాలంగా విప్లవ పార్టీ నడుపుతున్న మావోయిస్టు పార్టీ టాప్ నేతల్లో రాజకీయ ఎత్తు గడలపై భేదాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.జగిత్యాల నుండి అభుజ్మాడ్ వరకు విస్తరించిన పార్టీ అగ్ర నేతల మధ్య విభేదాలు పొడసుపాయి.దీంతో విప్లవ శ్రేణుల మధ్య వివాదం గందరగోళం సృష్టిస్తోంది.ఓవైపు కగార్ లాంటి తీవ్రమైన యుద్ధం జరుగుతున్న సమయంలో నేతల మధ్య సిద్ధాంత విభేదాలు రావడంతో అయోమయం ఏర్పడింది. నెలరోజుల నుండి పార్టీ 4 సార్లు ఎన్కౌంటర్ల జరిగితే నలుగురు మావో టాప్ నేతలు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విప్లవ అభిమానుల్లో విషాదం..కలవరం మల్లోజుల కోటన్న,నల్ల ఆదిరెడ్డి,ముప్పాళ్ల లక్ష్మణ్ రావు,కంది లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల లో మొదలైన దొరలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. దీంతో అయ్యా బాంచెన్ దొర కాల్మోకుతా అనే బానిస బతుకులు మారాలంటే%ొ%తిరుగు బాటు రావాలి అని అప్పటి మొదలైంది.శ్రీకాకుళ నక్సల్బారీ స్ఫూర్తితో ముందుకు సాగుదాం అంటూ తలపెట్టిన జగిత్యాల జైత్ర యాత్రను విజయవంతం చేసేందుకు లక్షలాది మంది యువకులు కృషి చేశారు.కొండపల్లిపిలుపు నుంచి ప్రారంభమైన యాత్రలో అప్పటి యువకులు దాకా బాంచెన్ అన్న బక్కపలుచని వాళ్ళు సంఘాలు పెట్టారు.శ్రీకాళంలో ఆగిన విప్లవ గీతం జగిత్యాల లో ఊపిరి పీల్చుకున్నది.1977 నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న దొరల దోపిడీ రాజ్యం పోవాలని ప్రజలు డిమాండ్ చేస్తూ కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో తెలంగాణ అంతటా పీపుల్స్ వార్ ఉద్యమం నిర్వహించింది.జగిత్యాల ప్రాంతంలో -2లో



## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి ఏర్పాట్లు

- ఈ నెల 26న చెరుకు రైతులతో పరిశ్రమలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సమావేశం
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 23 :** హైదరాబాద్ సెక్రటరి యేట్ నుండి మంగళవారం సంజయ్ కుమార్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమలు,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రఘునందన్‌రావు ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ,సి.హెచ్ నర్సిరెడ్డి డైరెక్టర్ ఆఫ్ షుగర్‌లతో కలిసి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభిచడానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాకలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో దశాబ్ద కాలం నుండి మెట్పల్లి ప్రాంతం లోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూతపడగా ప్రభుత్వం పునః ప్రారంభించుటకు తగిన చర్యలు ఏర్పాటు చేయాలని,స్థానిక రైతులతో ఈ నెల 26న ప్రత్యక్షంగా సమావేశం నిర్వహించడానికి పరిశ్రమలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటి స్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేయ వల్సిందిగా అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు చెరుకు రైతుల సమస్యలు, ఫ్యాక్టరీ ప్రారంభించుట గురించి రైతుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు సేకరిస్తారని తెలిపారు.చెరుకు సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ మరియు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కావాల్సిన ఏర్పా ట్లను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారని సమీక్ష సమావేశంలో తెలిపారు.ఉన్నతా ధికారుల పర్యటన నేపథ్యంలో రైతులు సమన్వయంతో వారి సమస్యలను అధికారులకు తెలపాలని,అవాం ఛనీయా సంఘటనలు 2లో

## వినియోగదారుడి సంక్షేమాన్ని గమనంలోకి తీసుకోవాలి

- పెట్రోల్, డీజిల్లను జిఎస్టి పరిధిలోకి తీసుకరావాలి
- మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 23 :** ప్రభుత్వాలు వినియోగ దారుడి సంక్షేమాన్ని గమనంలోకి తీసుకోవాలని,పెట్రోల్,డీజిల్లను జిఎస్టి పరిధిలోకి తీసుకరావాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పన్ను విధానాన్ని సరళీకృతం చేయాలని యూపిఏ ప్రభుత్వం గతంలో జిఎస్టిని రూపొం దించిందని, 2017లో ఎన్డిఏ ప్రభుత్వం వినియోగదారుల పై భారం పడేలా, కేవలం ఆర్థిక వనరులు పెంపొందించుకునేలా జిఎస్టిని అమలు చేసింద న్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను గ్రహించి జిఎస్టిని 5, 18 శాతం స్లాబులుగా మార్చడం, వినియో గదారులపై ఆర్థిక భారం తగ్గించడానికి తీసుకున్న చర్యలు హర్షణీయమన్నారు. ప్రస్తుతం జిఎస్టి తగ్గించామని బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని,గత ఎనిమిదేళ్లుగా వినియోగదారులను దోచుకున్నట్లు ఒప్పుకున్నట్లేనన్నారు. జిఎస్టి తగ్గింపుతో వినియోగదారుడికి మేలు చేకూరాలని,ప్రతి స్టాక్ పాయింట్లో గతంలో ఉన్న రేట్లు, ప్రస్తుతం జిఎస్టి తగ్గింపు అనంతరం ఉన్న రేట్లను పొందుపరుచుతూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.జిఎస్టిలో రాష్ట్ర వాటా 60 శాతానికి,కేంద్ర వాటా 40 శాతం ఉండేలా మార్పులు చేయాలని, పెట్రోల్,డీజిల్లను జిఎస్టి పరిధిలోకి తీసుకవస్తే ప్రజలకు లాభం చేకూరు తుందని, నిత్యవసరాల ధరలు పెట్రోల్, డీజిల్ ధరలపై ఆధారపడి ఉన్నాయని ,పెట్రోల్,డీజిల్లను జిఎస్టి 18శాతం స్లాబ్లోకి తీసుకవస్తే 2లో

## విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు




**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 23 :** డా. వీఆర్ కె కాలేజీ ఆఫ్ ఫార్మసీ జగిత్యాల ఆధ్వర్యంలో టిజిఈఏపిసెట్ 2025లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల సౌకర్యార్థం పట్టణంలోని ఎస్ కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఏవో మీర్ ఖాజీం అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ ఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో టిజిఈఏపిసెట్ 2025లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రవేశాల నిమిత్తం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని, మరిన్ని వివరాలకు 9849626861, 9441119901, 9849345832,8978951895 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## చిన్న పరిశ్రమ కార్మికులకు చీరల పంపిణీ చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్, 23 :** కోరుట్ల పట్టణంలో నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిన్న పరిశ్రమ కార్మికులు, కూరగాయలు అమ్మే మహిళలు కలిసి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలను తమకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలుస్తూ చీరలను పంపిణీ చేస్తోందని, తమకు కూడా ఈ సదుపాయం కల్పించాలని కోరుతున్నామని కూరగాయలు అమ్మే మహిళలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు షాహిద్, కార్యదర్శి అబ్దుల్ ముసావీర్, ఫెరోస్, బాబా, మల్లవ్వ, బాలక్క లక్ష్మి, హనుముక్క మోయిజుూర్ రెహమాన్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం

**మొదటి పేజీ తరువాయి...**నివారించడానికి ప్రజలకు అవగాహన తప్పనిసరి అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబరు కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుందని, ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందేనన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరని, మీపై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మవద్దన్నారు. వెంటనే 1930 నెంబర్ (సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్) లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపూరిత కాల్స్, మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దని, ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

## వినియోగదారుడి సంక్షేమాన్ని...

**మొదటి పేజీ తరువాయి...**ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దేశంలోని సుమారుగా 80శాతం రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందని, ఒకే దేశం... ఒకే పన్ను విధానం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. పన్ను తగ్గిస్తే ప్రజలకు అదే అతిపెద్ద సంక్షేమం అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, జున్ను రాజేందర్, కల్లెపెల్లి దుర్గయ్య, ఎంఏ. బారీ, చాంద్ పాషా, అశోక్, గుండా మధు, భీరం రాజేష్, రఘువీర్, బండారి మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**జరుగకుండా భద్రత పటిష్టం చేయాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదగిరి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, మెట్పల్లి ఆర్డీవో ఎస్.శ్రీనివాస్, మెట్పల్లి డిఎస్పీ రాములు, అసిస్టెంట్ చెరుకు కమిషనర్ వెంకటరవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేవ్ జీ వర్సెస్ సోనుదాదా.!

**మొదటి పేజీ తరువాయి...**తల పెట్టిన ఈ ఉద్యమం తెలంగాణ ప్రజల మనోభావాలను రెట్టింపు చేసింది.అలా జగిత్యాల ప్రభావం నుంచి విముక్తి పోరాటంగా మారిన పీపుల్స్ వార్ క్రమంగా దళాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగింది.1986 నాటికి తెలంగాణ ప్రాంతంలో పోటీ ప్రభుత్వం నడిపిన నక్సలైట్లు సింగిల్ సి ఓ స్థాయి నుంచి భారత రైతాంగ గెరిల్లా దళాలను తయారు చేశారు.5 గురితో లోకల్ గెరిల్లా దళాలు ఏర్పాటు చేశారు.వాటికి తోడు సెంట్రల్ గెరిల్లా సైన్యం కూడా తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.తెలంగాణ సాయుధ శక్తి పెంచుకున్న పీపుల్స్ వార్ పార్టీ నల్లమల అటవీ ప్రాంతంలో.అదే సమయంలో బస్తర్ ప్రాంతంలో గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి పీపుల్స్వార్ ను బలంగా ఏర్పాటు చేశారు.ఇందులో కోటేశ్వర్ రావు,లక్ష్మణరావు,నల్ల ఆదిరెడ్డి వంటి వారు నాయకత్వం వహిస్తు వస్తున్నారు.1985 నుంచి తెలంగాణ ప్రాంతంలో సర్కార్ ఉక్కుపాదం మోపింది.పెద్దసంఖ్యలో మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఎన్కౌంటర్ చేశారు.మైదాన ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు.దీంతో నాలుగైదు ఏళ్లపాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలో భారీ ఎన్కౌంటర్లు నిర్వహించారు.అప్పటి వరకు తిరుగు లేని పీపుల్స్ వార్ పార్టీ నేతలుఎన్కౌంటర్ల నుంచి ఉపశమనం కోసం మెజార్టీ దళలను దండకారణ్యంలో మోహరించారు.తిరిగి ప్రారంభమైన 1994 నుండి తెలంగాణ దళాల పున: ప్రారంభం అయ్యాయి.దెబ్బతిన్న సైన్యం తిరిగి మైదానంలో అడుగుపెట్టింది.1994 నుండి 2004 వరకు పీపుల్స్ వార్ కమిటీ లకు నాయకత్వం కొడువలేకుండా పెరిగింది.మధ్యలో కొండపల్లికి వ్యతిరేకంగా జరుగుతున్న కుటమిలో భాగంగా పీపుల్స్ వార్ కేంద్ర కమిటీ సభ్యులు కొండపల్లి సీతారామయ్య వాదనకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు.అప్పటికి ఆ కమిటీలో సభ్యులుగా ఉన్నవారు మెజారిటీ సభ్యులు కరీంనగర్,వరంగల్ జిల్లా నుంచి టాప్ క్యాడర్ కేంద్ర కమిటీలో కీలక పాత్ర పోషించిన నేతలు ఉన్నారు.దీంతో మల్లోజుల బ్రదర్స్,మల్ల రాజిరెడ్డి,నల్ల ఆదిరెడ్డి.కటకం సుదర్శన్ వంటి సీనియర్ నేతలు గణపతి వైపు మొగ్గు చూపారు. దీంతో గణపతి కేంద్ర కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించారు.ఐతే 1992-93 ఏళ్ల నాటి ఘటన గురించి పార్టీ నేతలు విషాద పరిణామంగా చెబుతుంటారు.పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలపై కొండపల్లికి,గణపతి వర్గానికి మధ్య విభేదాలు తలెత్తడం కూడా కొండపల్లి పై తీవ్ర చర్చకు దారితీసింది.ఆ సమయంలో మెజార్టీ నాయకులు ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఉన్న కేంద్ర కమిటీ గణపతి వైపు నిలవడంతో ఆనాటి సంక్షోభం ముగిసింది.పార్టీలో అంతర్గత విభేదాలు ముదిరి పోకుండా గణపతి పార్టీని బలోపేతం చేసారు.దీంతో పీపుల్స్ వార్ పార్టీ క్రమంగా పుంజుకుంది.దేశంలోని వివిధ రాష్ట్రాలలో విస్తరించి తెలంగాణ నుండి బలమైన రాజకీయ నాయకుల సంఖ్య ఎక్కువగా ఉన్న సమయంలో బీహార్ కమ్యూనిస్టు పార్టీ ఎంసీసీ విలీనంతో మావోయిస్టు గా అవతరించింది.2004 లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చర్చలు జరిపారు. అప్ప టికే ఉమ్మడి రాష్ట్రంలో తిరుగు లేని పార్టీగా ఉన్న పీపుల్స్ వార్ హైదరాబాద్ వేదికగా మావోయిస్టు గా ఏర్పడిన తరువాత తిరిగి గణపతి ఎన్నిక య్యారు. దీని అంతటికీ తెలంగాణా నాయకత్వం కేంద్ర కమిటీలో చెక్కు చెదరని విధంగా ఉంది. అయితే వయోభారం కారణంగా గణపతి తప్పుకొని శ్రీకాకుళం జిల్లా టాప్ నేతను నంబళ్ల కేశవరావు ను పార్టీ జనరల్ సెక్రటరీ గా నియమించారు.8 సంవత్స రాల పాటు పార్టీ లో జనరల్ సెక్రటరీ గా పనిచేసిన నంబాల్లా 8 నెలల క్రితం జరిగిన ఎన్కౌంటర్ లో అమరులయ్యారు.తిరిగి పార్టీ జనరల్ సెక్రటరీ పదవికి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంబేత్కర్ కాలనీలోకి చెందిన తిప్పిరి తిరుపతి పార్టీ సెక్రటరీ జనరల్ గా ఎన్నికయ్యారని బయటకు వచ్చిన తరువాత మావోయిస్ట్ టాప్ నేత మల్లోజుల వేణు వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.సాయుధ పోరాటానికి మద్దతుగా తిరుపతి వర్గం ..సాయుధ పోరాటం విరమణకు మద్దతు మల్లోజుల నిర్ణయంతో మావోయిస్టుల్లో చీలిక దిశగా అడుగులు వేస్తోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మూడు ప్రధాన ఎన్కౌంటర్లో ముగ్గురు సీనియర్ నేతలు మృత్యు వాత పడుతున్నారు.ఝూర?ండ్లో సోరెన్,ఒరిస్సా లో మోడం బాలకృష్ణ,నిన్నటికి నిన్న అబూజ్మాడ్ అనే ప్రాంతంలో జరిగిన భారీ ఎన్కౌంటర్ లో ఏకంగా ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు కోసా,వికల్ప్ లు కీలక నేతలు మరణించారు. మరణించిన వారిలో ఇద్దరు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయ కులే.ఇక మావో యిస్టు టాప్ క్యాడర్ స్థానంలో తిరుపతి, గణపతి, మల్ల రాజిరెడ్డి (సంగ్రామ్) పుల్లూరి ప్రసా దరావు (చంద్రన్న) ఉన్నారు.ఇదే ఉమ్మడి జిల్లా నుండి మల్లోజుల మావోయిస్టు తిరుగు బాటు నాయకుడు గా ఉన్నారు

# డిజే, దాండియా ఆటపాటలకు స్వస్తి పలకండి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 23 :** తెలంగాణ రాష్ట్రంలో తీరొక్క పూలను పేర్చి గౌరీ దేవతగా కొలిచి మహిళలు ఆడిపాడుకు నే పవిత్ర బతుకమ్మ పండుగ ప్రాశస్త్యం నేడు డీజే, దాండియా ఆటపాటలతోపక్కదారి పడుతు స్వర్ధస్ఫూ దీన్నికాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రతియేట బాద్రపద మాసంలో అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ.మొదట బొడ్డెమ్మ అనంతరం ఎంగిలిపూలతో ప్రారంభమయ్యే బతుకమ్మ వర్షాకాలం ముగింపు శీతాకాలం ప్రారంభంలో ఆరుబయట పూచే తీరొక్కపూలనుసేకరించిపేర్చిన బతుకమ్మలతో మహిళలంతా సాయంకాలం ఒకచోటికి చేరి భక్తి శ్రద్ధలతోబతుకమ్మలచుట్టూ వలయంగా తిరుగుతూ లయ బద్ధంగా చప్పట్ల దరువు వేస్తు పాడుతూ ఆడుకొనే సాంప్రదా య పండుగలో తెలంగాణ ఆస్తిత్వం కళ్ళకు కట్టినట్టుగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.వెయ్యేళ్ల చరిత్ర కలిగినఈపండుగ తొమ్మిదిరోజు లపాటు బతుకమ్మబతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడుకునే పాటల్లోమహిళలు కష్టసుఖాలు,



బంధుత్వ,ఆప్యాయతానురా గంతోపాటు, బతుకమ్మను గౌరీ దేవతగా కొలుస్తూ భక్తి పాటలు వల్లేవేసిపాడుతూ, ఆడుతూ ఆనంద పరవశంలో మునిగితే లుతారు.భూస్వామ్యపెత్తందార్ల హయాంలో మహిళలు హింసకు గురైనతీరు,తెలంగాణజీవనశైలి,బతుకమ్మ పురాణ గాథలకు సంబంధించిన జనపద పాటలు మహిళల తప్పెట దరువుల్లో అల్లరించేవి.ఒకవిధంగా తెలంగా ణ అస్తిత్వాన్ని చాటుకు నేందుకే ప్రకృతిప్రసాదించినతీరొక్కపూల ను పేర్చి మహిళలు ఆడి, పాడు కున్న పండుగే బతుకమ్మ.ఇలా తెలంగాణ అస్తిత్వం, భక్తి బావం తోతెలంగాణారాష్ట్రంలోఅత్యంత వైభవంగా జరుపుకునేఈపండు గఆనాటి అస్తిత్వం, భక్తిబావం, కలబోసిన జనపదపాటలు, తప్పెటదరువులు నేడు కను మరుగయ్యి, డీజే పాటలు. దాండియా ఆటలు కొత్తగా తెరమీదకు రావడంతో బతుక మ్మ పండుగ తీరుమారి ప్రాశస్త్యం దెబ్బతినడం విచారకరం. తెలం గాణసంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆనాటి చరిత్రను బావితరాలకుఅందించే విదంగా జరుపుకోవా ల్సిన బతుకమ్మ పండుగ ప్రాచ్యాత్య పోకడలను సంతరించుకోవడం సోచనీయం భక్తిశ్రద్ధలతోజరుపుకోవలసిన ఈ పండుగను అవహేళన చేసే విదంగా అర్థం,పర్థంలేనిపాటలు, ఆటలతోసంస్కృతి,సంప్రదాయ పద్ధతులకు వ్యతిరేకంగాజరుపు కోవడం సబబుకాదు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఈ బతుకమ్మ పాత్ర కీలకంగా మారి న విషయం తెలిసిందే, అయితే ఉద్యమ సమయంలోబతుకమ్మ లు పేర్చి డీజే పాటలతో మహిళ లు నృత్యాలుచేయడం,పండుగ సందర్భంలోకూడఅదేఅలవాటు గా మారి కొత్త పుంతలు తొక్కి, రాజకీయ పార్టీల ఉనికి పాటలు పాడుకునేస్థాయికిచేరిరాజకీయ రంగుపులుముకొనే స్థాయికిచేరి బతుకమ్మ ప్రాశస్త్యం మంటగలిసి పోయే పరిస్థితి ఎదురైంది. నేడు డీజే, దాండియా ఆటపాటల తో బతుకమ్మ పండుగ జరుపుకోవ డం పట్ల పలువురు ముక్కున వేలేసుకొంటూ విముఖత వ్యక్తం చేస్తున్నా తీరుమారని పరిస్థితి, ఇప్పటికైనా బతుకమ్మ పండుగ నుఆనాటిసంస్కృతి,సంప్రదాయం ఉట్టిపడేలా, తెలంగాణ అస్తిత్వం,భక్తిబావం కలగలిసిన చారిత్రక ఉనికిని చాటేవిదంగా, బతుకమ్మ ప్రాశస్త్యాన్ని బావితరా లకు అందించే విదంగా పండుగ జరుపుకొనేలాప్రభుత్వంచర్యలు తీసుకోవడంతోపాటు,మహిళ లు డీజే,దాండియా ఆటపాట లకుస్వస్తిచెప్పి,సాంప్రదాయపల్లెపదాలు, తప్పెట దరువులతో ఆడిపాడి బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రఘునందన్ రావు మా రెండులక్షల కోట్ల నగదు ఎక్కడ?

**-ఎర్దండి మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజశేఖర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (23) :** బిజెపి నాయకులు రఘునందన్ రావు మా రెండులక్షల కోట్ల నగదు ఎక్కడ అని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం ఎర్దండి మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజశేఖర్ అన్నారు. మంగళవారం అయాన మాట్లాడుతూ ఈనెల నుండి జీఎస్టీ భారంతగ్గడం వల్ల ప్రతికుటుంబానికి 15 వేల రూపాయలు మిగులుతున్నా యని రఘునందన్‌రావు చెప్పగా దానికి మరి గత నెల,అంతకుముందు 2017 నుండి 2025 వరకు మా కోరుట్ల నియోజకవర్గం 90వేల కుటుంబాల డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నించారు. మొత్తంగా 8ఏళ్లుగా 15వేల చొప్పున 2లక్షల కోట్లు మా కోరుట్ల నియోజకవర్గ వాళ్ళివే మిగిలాయని అవి మాకు ఏం ఖర్చు చేశారని మా నియోజక వర్గాన్ని ఏమీ అభివృద్ధిచేశారని ప్రశ్నించారు.మా నిరుపేదలనుండి, మధ్యతరగతి కుటుంబాలనుండి దోచుకొని వ్యాపారవేత్తలకు 12లక్షల కోట్లు రుణమాఫీ చేశారని, బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయించి మమ్మల్ని దోచుకుంటు న్నారని ఆగ్రహించారు.హిందువులపేరిట రాజకీయం చేస్తూ మానియోజకవర్గంలో ఒక్క హిందూదేవాలయం కూడా కట్టలేదని,పుస్తెలతాడు అమ్ముకొని రాజకీయాల్లోకివచ్చి ఇప్పుడు కోటీశ్వ రుడైన బండిసంజయ్ కి ఇచ్చారా,లేదా అరవింద్ దగ్గర పెట్టారా అన్నారు.15 వేలు మిగులుతున్నాయని చెప్పేమీరే గత ఎనిమిదిసంవత్సరాలుగా మా 15 వేలు ఏమయ్యాయని ఆవిషయాన్ని మాకు తెలుపాలని,ప్రతి నియోజకవర్గ యువత ప్రశ్నించడంలో ముందుకు రావాలని కోరారు.

## సిబ్బంది నియామకాల్లో

# వేములకుర్తికి జెఎల్ఎంను నియమిస్తాం

**-జగిత్యాల ఎన్పిడిసియల్ ఎస్ ఈ సుదర్శనం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (23) :** విధ్యుత్ సిబ్బంది నియామకల్లో వేములకుర్తి కి జెఎల్ ఎం ను నియమిస్తామని జగిత్యాల ఎన్పి డిసియల్ ఎస్ ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం.విద్యుత్ సిబ్బంది కొరత తో గ్రామ పరిధిలో,సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో తీవ్రెక్కట్లు కలుగుతున్నా యని వేములకుర్తి గ్రామ రైతులు, నాయకులు ఎస్ ఈ సుధర్శనంకు వినతిపత్రం సమర్పించారు.వేములకుర్తి గ్రామంలో విద్యుత్ సబ్ స్టెషన్ పరిధిలో బర్దిపూర్, మూలరాంపూర్, వేములకుర్తి గ్రామాలకు లైన్మెన్ కొలిపాక రాజు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తన కిందిస్థాయి సిబ్బంది లేక దాదాపు 5 సవత్సరాల కాలం అవుతోందని గ్రామాలలో ఇండస్ట్రియల్స్, రైతులు కోసం విధ్యుత్ సేవలకోసం తీవ్ర ఇకట్టుపడుతున్నారని వేంటనే సిబ్బంది నియమాలను చెప్పటాలని కోరుతూ ఎస్ ఈ వినతి పత్రం ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి డిఈ మధుసూదన్,ఎఇ సతిష్,నాయకులు రాధరపు దేవదాస్,గుమ్మల నరేష్,అరె రమేష్,గుడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చురకలు విలేఖరి,మల్లాపూర్: సెప్టెంబర్, 23 :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన31కళ్యాణ లక్ష్మి,26 ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులకు పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని ఆ పథకాల నే ఇప్పటి ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, సింగిల్ విండో చైర్మన్లు నేరెళ్ల మోహన్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి, వేంపేట నర్సారెడ్డి, బీఆర్ఏస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాటి పెల్లి ఆదిరెడ్డి నాయకులు డీలర్ మల్లయ్య,



గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరసయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శరత్ గౌడ్,నర్సయ్య, బైరి రవికుమార్ యాదవ్,రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి

**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 23 :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో మండల, గ్రామీణ ప్రాంతాల్లో దుర్గ నవరాత్రుల సందర్భంగా, బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరి కి నిరసనగా వ్యక్తం చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఆర్టీసీ చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం



అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగ లను నిర్లక్ష్యం ఎందుకు చేస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి కనీసం లైటింగ్ చేయకపోవడం వంటి దౌర్భాగ్యమైన పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అధికార పార్టీ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ ఆడపడుచులు ఇబ్బంది పడుతున్నారు. దుర్గా నవరాత్రుల విషయంలో కనీసం రోడ్ల మరమ్మతులు చేయడంలో ఏర్పాట్ల విషయంలో ఇప్పటివరకు కనీస ప్రణాళిక లేకుండా ఎందుకు హిందు వుల హిందువుల పండుగ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోల రామన్న స్వర్గం విరేశం ఓగేటి అంజన్న ప్రధాన కార్యదర్శులు కామెర ప్రభాకర్ జెల్లా వినోద్ మండల కార్యదర్శి ఉయ్యాల వెంకటేష్ నాయకులు గడ్డం శంకర్ నాయిని స్వామి గౌడ్ సతీష్ కుమార్ కాసారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మచారిణి,గాయిత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి,బర్దిపుర్ ,ములరాంపుర్,గోదుర్, తిమ్మపుర్,ఇబ్రహింపట్నం,డబ్బ,యామపుర్, ఎర్దండి,ఫకిర్ కోండాపుర్, వర్షకోండ,అమ్మకపెట్, కోమటి కొండాపూర్, కేశాపూర్ ,కోజన్ కొత్తూరు గ్రామలలో సోమవారం దుర్గాదేవి శరన్నవరాత్రి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు,భవాని దీక్ష భక్తులు అమ్మవారికి ప్రత్యేక పుజలలో పాల్గొన్నారు. అర్చకుల వేదమంత్రోచ్చరణమధ్య అమ్మవారి స్థాపితదేవత అరాదన, కలిశా నవగ్రహ, అమ్మవారి కి పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలను నిర్వహించారు.తదితర పూజలను నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు. రెండవరోజు అమ్మవారు బ్రహ్మచారిణి,గాయిత్రి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో అయాగ్రామల ప్రజాప్రతినిధులు,ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 23 :** స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా దసరా పండుగ వస్తున్నందున ముందస్తుగా జంబి గద్దె పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను నేషనల్ హైవే ఉన్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మోహన్ పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ దసరా పండుగ పురస్కరించుకొని ముందస్తుగా జంబి గద్దె పరిసరాల్లో మరియు చెన్నకేశవ ఆలయ పరిసరాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని మరియు నేషనల్ హైవేపై ఉన్న సెంట్రల్ లైటింగ్ను రానటువంటి వాటిని రిపేర్ చేయించడం జరుగుతుందని తెలిపినారు దసరా పండుగ రోజు జంబి గద్దె పరిసరాల్లో భారీ క్రేడ్లు లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించినారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ శేఖర్ అనిల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 23 :** కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడడం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం బండ లింగాపూర్ గ్రామానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను ఇంకా మంజూరు చేపిస్తా అని మాట ఇవ్వడం జరిగింది ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేయడం మరియు చిరు సన్మానం చేయడం జరిగింది.

# బ్రహ్మచారిణి రూపంలో అమ్మవారి దర్శనం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

నక్షత్రాలలో మొదటిది అశ్విని కాగా ఆ నక్షత్రమే పూర్ణిమ నాడు ఉండడం వల్ల ఏర్పడిన మాసం ఆశ్వయుజం. అమ్మవారు మహిషుడనే దుష్ట రాక్షసుడిని, అతని అనుచర రక్కసి గణాన్ని సంహరించడమే నేపథ్యంగా దసరా నవరాత్రులు జరుపు కుంటారు. 9రోజులు జరిగిన పోరులో చెడుపై మంచి, దానవత్వంపై దైవత్వం విజయం సాధించగా, అందుకు ప్రతీకగానే నేటికీ అమ్మవారి ఆలయాలలో ఆచారాలు, అలవాట్లను బట్టి రోజుకో రూపంతో అలంకరించి, పదవ రోజు విజయోత్సవ (విజయ దశమి) వేడుకలు జరుపు కుంటారు. దుర్గాదేవి నవ శక్తులలో ద్వితీయ రూపం బ్రహ్మ చారిణిది. బ్రహ్మచారిణి అంటే తపశ్చారిణి. ఆమె రూపం పూర్ణ జ్యోతిర్మయమై, భవ్యమైనది. ఆమె దక్షిణ హస్తంలో జపమాల, వామ హస్తంలో కమండలం ఉంటాయి. అమ్మవారి ఉపాసన వల్ల మానవులలో తపస్త్యాగ వైరాగ్య సదాచార సంయమనాలు వర్ధిల్లుతాయి. జీవితం కఠిన సంఘ ర్షణ వేళల్లో కూడా సాధకుని మనస్సు విచలితం కాదు. బ్రహ్మచారిణీ దేవివల్ల సాధకునకు సర్వే సర్వదా సిద్ధి, విజయాలు లభిస్తాయి. ఈరోజున సాధకుని మనస్సు స్వాధీష్ఠాన చక్రంలో ఉంటుంది. స్థిర మనస్కుడైన యోగి ఈ తల్లి భక్తిని పొంది, ఈమె కటాక్షానికి పాత్ర్రు డౌతాడు. రెండవ రోజున ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం )లో





దసరా(దేవి) నవరాత్రుల ఉత్సవములలో భాగంగా ఉదయము 9.30 గం.లకు వేదపండితులు, ఋత్వికులచే మహా సంకల్పము, పృద్వీ, కలశ, గణపతి పూజ, స్వస్తిః పుణ్యహ వచనము, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురారోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగాయి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి చతుష్షి పూజ, శ్రీ చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్ర పుష్పము, కన్యకా, సువాసిని పూజలు, తీర్థ ప్రసాద వితరణలు గావించారు. రెండవ రోజు మంగళ వారం అమ్మ వారు 'బ్రహ్మచారిణి" పసుపు రంగు చీరలో మల్లెపూలు, బిల్వపత్రి దండలు దరించి భక్తులకు దర్శనం కలిగించారు. దేవస్థాన ఏసీ ఈఓ సంకటాల శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు, సూపరింటెండెండ్ డి.కిరణ్, వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, భరత్ శర్మ, నారాయణ,పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ రాజగోపాల్, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, పాలెపు చంద్రమౌళి, తాడూరి బలరాం శర్మ, ద్యావళ్ళ సాయి శర్మ మరియు భక్తులు అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.సాయంత్రం శ్రీ యోగ, ఉగ్ర నృసింహస్వామి వార్ల ఊరేగింపు సేవ "గజవాహనంపై పురవీధులలో తిరిగి దేవాలమునకు తిరిగి వచ్చారు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి షోడషోపచార పూజతో ' హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుపబడినవి. పట్టణంలో నూతన తి తి దే కళ్యాణ మండపంలో నవదుర్గ సేవా సమితి ధర్మపురి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థమై నిర్వహించే శ్రీ దుర్గా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా శ్రీ బ్రహ్మచారిణి దుర్గా అలంకరణ రూప అమ్మవారికి చతుష్షష్టి పూజ, మంత్రపుష్పం, మంగళ నీరాజనం విశేష పూజలను వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ శర్మ, అర్చకత్వంలో నారంభట్ల ప్రశాంత్, కసోజ్జుల బాలకృష్ణ శర్మలు నిర్వహించారు. నర్మదేశ్వర మందిరంలో మధు శంకర్ శర్మ, పాలెపు చంద్రమౌళి శర్మ, పనతుల వెంకట రమణ శర్మ, విలాస్, వికాస్, మృణాళ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో చింతామణి చెరువు కట్ట వద్ద జన్మంచి వంశీకృష్ణ, వేద పండితులు, సభ్యులు కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గాదేవి బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది.

# యామపుర్ పాలకవర్గం తొలగింపుపై హైకోర్టు స్టే

**-హైకోర్టు ను ఆశ్రయించిన చైర్మన్ రాజన్న**
**-యదాతదంగా కొనసాగించాలని ఉత్తర్వులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపుర్ సహకారసంఘ పాలకవర్గం ను వారం క్రితం తోలగించి జగిత్యాల జిల్లా సహకారసంఘ అదికారి మనోజ్ కుమార్ ఉత్తర్వులు జారిచేశారు. ఈమేరకు సహకారసంఘ చైర్మన్ల పై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని,మంగవారంసహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న పాలకవర్గం తరుపు న హైకోర్టు న్యాయవాది దివకర్ రెడ్డి తో పిటిషన్ దాఖలు చేయగా పాలకవర్గాన్ని యధాతథంగా కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# పౌష్టికాహార వినియోగంపై అవగాహన



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 23 :** జగిత్యాల పట్టణంలోని మోతెవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్వస్త్ నారీ.. స్వశక్తి పరివార్, పోషణమాసం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపివో మమత మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా షెడ్యుల్ ప్రకారం ప్రతి సెంటర్ లో స్థానిక ఉత్పత్తులు, స్వదేశి బొమ్మల తయారీ, స్థానిక వంటకాల తయారీ ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన సౌస్టికాహారంపై పలు సూచనలు చేశారు. అనంతరం స్వస్త్ నారీ..స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి అవసరమైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్చి డా. ప్రమోద్ కుమార్, డిప్యూటి డిఎంహెచ్చి డా.శ్రీనివాస్,మాతాశిశు సంరక్షణాధికారి డా. జైపాల్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, డా.స్రవంతి, డా.సురేందర్, డెంటల్ స్పెషలిస్ట్ డా.లావణ్య, హెల్త్ సూపర్వైజర్ మధుకర్, సృజన్ కుమార్, సూపర్వైజర్ కవితారాణి, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాషన్ యాక్ట్‌తో సత్వర న్యాయం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 23 :** కొత్తగా వచ్చిన మీడియాషన్ చట్టంతో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మెట్‌పల్లి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్,బక్కూరి రమేష్,తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు ఇటీవల మీడియాషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, పెండింగ్ కేసుల వల్ల కక్షిదారుల్లో ఉన్న నిరాశ, నిస్పృహ తొలగించడానికి మధ్యవర్తిత్వ కేంద్రాల్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. మీడియాషన్ ఆక్ట్ వల్ల కేసుల పరిష్కారం లో వేగం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆకుల ప్రవీణ్ ఉన్నారు.

## బ్రహ్మచారిణిరూపంలో అమ్మవారి దర్శనం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 23 :** జగిత్యాల పట్టణంలో కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి ఆలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం కనక దుర్గ అమ్మవారు బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వేలాదిగా మాతలు, భక్తులతో అమ్మవారి మండపం కిటకిటలాడింది.సాయంత్రం పసుపుతో చేసిన హరిద్రాగణపతిని భజ భజంత్రీల మధ్య ఎదుర్కొన్నారు. అమ్మవారిని ఇష్టమైన వివిధ రంగుల గాజుల అలంకరణతో కనక దుర్గా అమ్మవారు విశేషంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు బిక్షగా అన్నప్రసాదం చేసినట్లు కనకదుర్గ కమిటీ సభ్యులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 23 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల పట్టణ, మండలానికి చెందిన 45 లబ్దిదారులకు మంజూరైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ.13,22,000 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందించారు.చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ,మండల బిఆర్ఎస్ నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి, సెప్టెంబర్ 23 :** మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ మరియు మెట్ పల్లి మండలానికి చెందిన 1,398,600/- పదమూడు లక్షల తొంభై ఎనిమిది వేళ ఆరువందల రూపాయల విలువగల 52 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వాసి అబుజ్మాడ్‌లో ఎన్కౌంటర్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 23 :** అబుజ్మాడ్ లో నారాయణ్ పూర్ జిల్లాలో సోమవారం జరిగిన ఎన్కౌంటర్ మృతుడు రాజన్న సిరిసిల్ల జిల్లా గోపాల్‌రావుపేటకు చెందిన కడారి సత్యనారాయణ రెడ్డి(68)గాఆయన క్లాస్‌మెంట్లు సీనియర్లు గుర్తించారు.కడారి కిష్టారెడ్డి అనే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగరీత్యా ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చి ఇక్కడ కొంతకాలం పనిచేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రావుల రుక్కయ్య ఇంట్లో అద్దెకు ఉండి ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పని చేశారు.ఆ క్రమంలోనే



కడారి సత్యనారాయణరెడ్డి ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ ఆ క్రమంలోనే కడారి సత్యనారాయణ రెడ్డి ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువు పూర్తి చేశారని ఆ తరువాత ఇంటర్మీడియట్ చదువు డిస్ కంటిన్యూ చేసి పెద్దపెల్లి ఐటిఐ ప్రభుత్వ కళాశాల లో చేరి అక్కడ విద్యను అభ్యసిస్తున్న క్రమంలోనే ఆ ప్రాంతంలో పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో పీపుల్స్ పార్టీ పట్ల ఆకర్షితుడై ఆ పార్టీలో చేరారు.పిపుల్స్ వార్ పార్టీలో అంచలంచెలుగా పనిచేసి కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగి ప్రస్తుతం కొనసాగుతున్నారు.చత్తీస్గడ్ అబుజ్మాడ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో సోమవారం జరిగిన ఎన్కౌంటర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా గోపాల్ రావు పేట కు చెందిన కడారి సత్యనారాయణ రెడ్డి మరణించాడు.అక్కడి పోలీసులు గాని ఇక్కడి పోలీసులుగాని పీపుల్స్ వార్ కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్న కడారి సత్యనారాయణ రెడ్డిని ఇప్పటివరకు ఏ ప్రాంతానికి చెందిన వాడు అని గుర్తించలేకపోయారు. 1972 -73 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన ఆయన 1975లో ఐటిఐ పూర్తి చేయకుండానే పీపుల్స్‌వార్ పార్టీలో చేరిన ఆయన ఈప్రాంతంలో పని చేసిన ఇప్పటి వరకు తల్లిదండ్రుల సోదరుల ముఖం చూడలేదని తెలుస్తుంది.ఆయన సోదరుడు కరుణాకర్ రెడ్డి ప్రభుత్వ వైద్యశాఖలో పనిచేసి ఇటివలే పదవి విరమణ చేశారు.

# ముదిరాజులను బిసి-డి గ్రూపు నుండి బిసిఏ గ్రూప్‌లోకి మార్చాలి

**-టిడిపి సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షులు జెట్టి కొమరయ్య**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 23 :** బిసిడి గ్రూపులో ఉన్న ముదిరాజ్ కులస్తులను బిసి ఏ గ్రూపులోకి మార్చాలని టిడిపి సిరిసిల్ల



పట్టణ ఉపాధ్యక్షులు జెట్టి కొమరయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.బిసిడి గ్రూపులో ఆర్థికంగా, రాజకీయంగా ఉద్యోగాల్లో ఎదిగిన కులాలు ఉన్నందున ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగాల్లో వెనుకబడిన ముదిరాజు కులస్తులను ఏ గ్రూపులోకి చేర్చాలని ఆయన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవతి రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ముదిరాజు కులస్తులను బిసిఏ గ్రూప్ లోకి మార్చేనే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజు కులస్తులందరు మద్దతుగా నిలుస్తారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు,

# సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-ఆర్జీ-3, జిఎం.**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 23 :** సింగరేణి రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ,ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.మంగళవారం ఆయన సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ సద్దుల



బతుకమ్మ,ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించబడునని,ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతుల తో పాటు 10ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ వేడుకల్లో హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారితో పాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు,పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, ఎస్ ఈ చక్రవర్తి, సివిల్ ఈఈ మనోజ్, తదితరులు ఉన్నారు.

# ఐడిఎస్ఎంటి పనులు వేగవంతం చేయండి

**-టవర్ సర్కిల్ కు వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు**

**-పనులు పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 23 :** ఐడిఎస్ఎంటి పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు.వివిధ పనుల పై టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకే పనులు వేగవంతం చేయాలని నరేందర్ రెడ్డి కోరారు. కాంప్లెక్స్ షట్టర్స్ కూడా వెంటనే అందుబాటులోకి తీసుకు రావాలని నెల రోజులలో అన్ని పనులు



పూర్తి చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్,అజ్మల్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ మాత అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ దుర్గా మాత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 23 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సద్ది మద్దుల రెడ్డి సంఘంలో ఏర్పాటుచేసిన మంటపంలో శ్రీ దుర్గా మాత గాయత్రీ మాత అవతారంలో మంగళవారం భక్తులకు దర్శనం ఇచ్చింది. గ్రామ పురోహితులు రాచర్ల హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత నిత్యము ఉదయము సాయంత్రము ప్రత్యేక పూజలను అందుకుంటుంది. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు హనుమాన్ల శర్మ పులిహోర సిర తీర్థప్రసాదాలు వితరణ చేశారు.దుర్గామాత దీక్షపరులు మహిళా భక్తులు అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# దేవాలయం కాంపౌండ్ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 23 :** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామాంజనేయ దేవాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, మల్లారెడ్డిపల్లి గ్రామస్తుల కోరిక మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి 5లక్షల రూ.. మంజూరు చేయించారు.మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,పల్లెర్ల కిరణ్,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# రక్తదాతకు మదర్ తెరిసా అవార్డు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ,సెప్టెంబర్ 23 :** ప్రాణదాత రక్తదాతకు మదర్ తెరిసా అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ అందజేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కట్కూరి శంకర్ కు తెలంగాణ సాంస్కృతిక సంస్థ మరియు వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఈ అవార్డును రామగుండం మాజీఎమ్మెల్యే కోరు కంటి చందర్ తెలంగాణ సాంస్కృతి సంస్థ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అందజేశారు. కట్కూరి శంకర్ 33 సార్లు తాను రక్తదానం చేసి ఎందరికో ప్రాణ దాత అయ్యాడని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరకండి చందర్ అన్నారు. ఆయన చిన్నాల బర్త్డేలను పురస్కరించుకొని పేదవాళ్లకు అన్నదానం చేయడం రేటు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులకు కరోనా సమయంలో బియ్యం అందజేయడం జరిగింది. ఆయనకు వాడు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సారథి పోర్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 23 :** ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సారథి పోర్టల్ సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆర్టీఏ నెంబర్ పడాల రాహుల్ పేర్కొన్నారు.సారథి పోర్టల్ ద్వారా అత్యుత్తమైన సేవలు అందుతాయని,ప్రజలు వీటిని వినియోగించుకోవాలని సూచించారు.మంగళవారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయంలో సారథి పోర్టల్ ద్వారా మొట్టమొదటిసారి పొందిన లర్నింగ్ లైసెన్స్ ను మెంబర్ పడాల రాహుల్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ ఇప్పటివరకు లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్స్ లో స్లాట్ బుకింగ్ లు టీజీ ట్రాన్స్పోర్టు వెబ్సైట్ ద్వారా జరిగేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సారథి పోర్టల్ ద్వారా లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్సులకు సంబంధించి సారథి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. http://sarathi.parivahan.gov.in/sarathiservicesలో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు.లైసెన్సు దారుడు ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉండి ఉద్యోగరీత్యా, ఇతర కారణాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ వ్యక్తి డైరెక్ట్ గా సారథి పోర్టల్ ద్వారా చిరునామా మార్పు గురించి ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని సేవలను పొందవచ్చని పడాల రాహుల్ పేర్కొన్నారు. గతంలో ఆ లైసెన్స్ దారుడు సంబంధిత ఆర్టీవో ఆఫీస్ నుంచి లైసెన్సులకు సంబంధించిన ఎన్వోసీ తీసుకు రావాల్సిన అవసరం ఉండేదన్నారు. సారథి పోర్టల్ సేవల వల్ల ఎటువంటి ఎన్ఓసి తీసుకురావాల్సిన అవసరం లేకుండానే సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా లర్నింగ్ లైసెన్సు తీసుకునేవారు స్లాట్ బుక్ చేసుకునే సమయంలో సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసిన తర్వాత విధిగా ఐదు నిమిషాల నిడివిగల రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల వీడియోను చూడాలని, ట్రాఫిక్ నిబంధన పై అవగాహన పెంపొందించుకోవాలని రాహుల్ సూచించారు. లర్నింగ్ లైసెన్సులు తీసుకునే వారు తప్పకుండా రోడ్డు భద్రత సంబంధించిన నిబంధనలపై కచ్చితంగా అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో ఈరోజు సారథి పోర్టల్ సేవలు ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్ ఆర్టీఏ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ 3 ఏరియాలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం

**-ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 23 :** సింగరేణి సంస్థ అర్జీ త్రి పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని ఆర్జీ3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ ఆర్ జి త్రీ కార్యాలయం ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణా త్మక సమావేశం నిర్వహించారు. రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.ఈ సమావేశంలో సెంటినరీ కాలనీలో చిల్డ్రన్స్ పార్కులు ఏర్పాటు చేయడం,సెంటినరీ కాలనీ జోన్ -1,జోన్ -2లో ఆర్.ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం,ఓసిపి-1 ఉపరితల గని లో నూతనంగా వచ్చిన బిఇఎంఎల్ కంపెనీ షావల్స్ క్యాబిన్ సాంకేతిక లోపాలను మరమత్తులు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని సంక్షేమ అధికారి విభాగం,పిఏ విభాగం కు సరిపడా గదులను,లాకర్స్ ఏర్పాటు చేయడం,ఓసిపి - 2 ఉపరితల గనిలో లైట్ వెహికిల్ విభాగం,డోజర్ భాగంలో ఫిట్‌ను ఏర్పాటు చేయడం, ఓసిపి-2 పరితల గని ఎంఎస్ఎఫ్ చుట్టూ గోడ, ఫెన్సింగ్ ఎత్తు లేపడం, 702 స్పైడర్ ఏరియా సెక్యూరిటీ గార్డు ఉండడానికి పర్మనెంట్ పోస్ట్ ఏర్పాటు చేయడం, కంపెనీలో పని చేస్తున్న మహిళ ఉద్యోగులకు ఆపరేటర్స్ ఎంపిక కోసం 35 సంవత్సరాల వయోపరిమితి కాకుండా 40 సంవత్సరాలకు పెంచడం,ఓసిపి-1 ఉపరితల గని ఎస్ అండ్ డి లోని డి.సి ఎలక్ట్రికల్ విభాగం నందు 24 వోల్ట్స్ బ్యాటరీ చార్జర్ను మరమ్మతులు చేయడం, సిహెచ్పి కి వచ్చి, వెళ్ళే ఉద్యోగులకు బిటి రోడ్డు, సిసి రోడ్డు వేయించి,వాటర్ స్ప్రే చేయడానికి ట్యాంకర్‌ను ఏర్పాటు చేయడం,ఆర్.జి-3, ఎపిఎ ఏరియా లో ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో ఇచ్చిన సమస్యల పరిష్కారాలు,వాటి ప్రస్తుత పరిస్థితులు లాంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివ రాలను సేకరించి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ,టి.మల్లిక,ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ రావుల పాపయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, అధికారులు సునీల్ ప్రసాద్, మనోజ్, ప్రవీణ్, మేఘన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో జాతీయ ఆయుర్వేద దినోత్సవం



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ సెప్టెంబర్ 23 :** పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు జనార్దన శర్మ మాట్లాడుతూ భారతీయ సనాతన వైద్య విధానంమైన ఆయుర్వేదం సంపూర్ణ ఆరోగ్యాన్ని చేకూర్చడమే కాకుండా ఎలాంటి ఇతర చెడు ఉండవని ఆయుర్వేద పితామహుడు ధనవంతరి జయంతి రోజున ఈ కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరమన్నారు. పతంజలి యోగా సమితి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆయుర్వేదం యొక్క గొప్పతనాన్ని గుర్తించిన ప్రజలు తిరిగి ఆయుర్వేదం వైపు చూస్తున్నారని అదృష్టమైన ఆయుర్వేద మందులతో అనేకమైన వ్యాధులను తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులను, యోగి సమితి సభ్యులు, ఆయుర్వేద వైద్యులు మీనాక్షి, చల్లూరి శ్రీధర్,రవిందర్ రెడ్డి,జ్యోతి, రమేష్ రెడ్డి,రామ్ ప్రసాద్,అనిల్, వెంపటి సదానందం,ప్రభాకర్, శేశిధర్, పవన్,రాధాకృష్ణ,చందు,వేణు, శ్రీనివాస్, వాసు, శ్రీరామ్ రెడ్డి ప్రశాంత్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టుకు అవార్డు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 23 :** కమాన్ పూర్ మండల ఆంధ్రప్రభ జర్నలిస్టు జబ్బార్‌ఖాన్‌కు మదర్ థెరిస్సా అవార్డును తెలంగాణ సాంస్కృతిక మరియు వసుంధర విజ్ఞాన వికాస మండలి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఈ అవార్డును అందజేయడం జరిగింది. జబ్బార్ వన్ గత 33 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో వార్తలు రాస్తూ లైన్స్ క్లబ్ సభ్యునిగా ఉంటూ పేద ప్రజలకు చేయూతనివ్వడం జరుగుతుంది. అలాగే గుండారం గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే నేనున్నాను అంటూ వారికి తమ వంతుగా సహాయం చేయడం జరుగుతుంది. కులమతాలకు అతీతంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడంతో ఆయనను వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి అధ్యక్షుడు చదువు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసెంట్ కటకూరి శంకర్ లు ఈ అవార్డుకు ఎంపిక చేసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ తెలుగు సాహిత్య అకాడమీ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి చేతిలో మీదుగా అవార్డును అందజేయడం జరిగింది.

## రోడ్డు మంజూరు చేయించాలని మంత్రికి వినతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 23 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో సీసీ రోడ్డు మంజూరు చేయించాలని గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి గ్రామపంచాయతీ బోర్డు ద్వారా నూతన గ్రామపంచాయతీ వరకు మిషన్ భగీరథ తవ్వకాల వల్ల రోడ్డు పూర్తిగా చెడిపోయిందని దీంతో వర్షాకాలంలో పూర్తిస్థాయిలో గుంతల మయంగా మారిందని వాహనదారులకు మరియు పాదాచార్లకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారిందని పూర్తిగా బురదమయంగా మారుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనికిగాను మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.

## కల్వచర్లలో స్వచ్ఛత హే సేవా - ఆరోగ్య శిబిరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 23 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హే సేవా కార్యక్రమం లో భాగంగా గ్రామాఖ్య సంఘాల ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ స్వశక్తి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందించి,తగిన సూచనలు ఇచ్చారు.ఆయన మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉండటంతోపాటు, దాన్ని నివారించడానికి పోషకాహారం తీసుకోవడం అవసరమని తెలిపారు.మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ం "గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు" అని గ్రామస్తులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ , మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణ రెడ్డి , సెర్ప్ సిసి బండి శ్రీధర్, ఏ ఎన్ ఎం తార, వివో ఏ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# బ్రహ్మచారిణి రూపంలో అమ్మవారి దర్శనం

**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 23 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానములో,నూతన టిటిడిలో నవదుర్గ సేవాసమితి వారు ఏర్పాటు చేసిన అమ్మవారికి,మార్కెట్‌లో మహాశక్తి సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం అమ్మవారు బ్రహ్మచారిని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.దసరాశరన్ నవరాత్రోత్సవములలో లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో,ఇతర అనుబంధ ఆలయంలోకి విశ్వక్షేన పూజలు,దీపారాధనలు మొదలగు కార్యక్రమములు నిర్వహించారు.శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయము (శివాలయము)లో దసరా(దేవి) నవరాత్రుల ఉత్సవములలో భాగంగా రెండవ రోజు ఉదయము అమ్మవారికి వేదపండితులు,ఋత్వికులచే మహా



సంకల్పము,పృధ్వీకలశ,గణపతి పూజ, స్వస్తిఃపుణ్యాహ వచనము,ఋత్విక్ వర్ణణము,అఖండ దీప స్థాపన, నవగ్రహ,వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురారోపణ,మాతృక,సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి.ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము,అమ్మ వారికి చతుషష్టి పూజ,శ్రీచక్రమునకు కుంకుమార్చన,హారతి,మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు చేశారు.కన్యకా, సువాసిని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఆలయ అధ్యకులు జక్కు రవీందర్,ధర్మకర్తలు ఎదులాపురం మహేందర్,బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచయ్య,గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్,స్థంభంకాడి గణేష్ సంబెట తిరుపతి,వొజ్జల సౌజన్య, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ శర్మ సిహెచ్.ముత్యాల శర్మ,ఋత్వికులు భరత్ శర్మ శ్రీ దుద్దిల్ల నారాయణ శర్మ, సూపరింటెండెంట్ డి.కిరణ్ ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అష్టకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ అభిషేక పురహితులు బొజ్జ సంపత్ కుమార్,బొజ్జ రాజగోపాల్ శర్మ, అర్చకులు సిబ్బంది,ఋత్వికులు నంబి అరుణ్ కుమార్,పాలెపు సందీప్ శర్మ ద్యావళ్ళ సాయిశర్మ భక్తులు పాల్గొన్నారు.సాయంత్రము వేలలో యోగ,ఉగ్ర నృసింహస్వామి ఊరేగింపు సేవ ఐరావతవాహనంపై గ్రామములోని పురవీధులలో ఊరేగించారు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి షోడషోపచార పూజలు చేశారు.

## గాయత్రి మాతా అలంకరణలో అమ్మవారి దర్శనం



**చురకలు విలేకరి,గొల్లపల్లి, సెప్టెంబర్ 23 :** మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో రెండవ రోజు గాయత్రి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. పసుపు రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన అటుకుల పాయసం, పెసర గారెలు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో కమలార్చన, గాయత్రీ హవనం, సాయంత్రం కుంకుమార్చన పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్,కంది స్వామి,పొట్ట తిరుపతి,శ్రావణ్, మహేష్, రూపేష్,సందీప్,ఆకాష్,పవన్,పెద్దయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైమస్ లైట్ల ప్రారంభం



**చురకలు విలేకరి, బీర్పూర్, సెప్టెంబర్ 23 :** బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలో గల శ్రీమదలేశ్వరస్వామి ఆలయ ఆవరణలో, పెద్దవాడలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ మంజూరు చేసిన ఎంపి నిధులతో ఏర్పాటు చేసిన హైమస్ లైట్లను మంగళవారం మండల బిజెపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, నాయకులు సీపతి రమేష్, మామిడిపెల్లి లింగన్న, నారపాక అశోక్, బండారి రవి, కందుకూరి లక్ష్మణ్, గోస్కూల రాకేష్, వరుణ్, జంగిలి మల్లేశం, రిక్కల వసంత్, యశోద కార్తీక్, కొత్తపల్లి జగదీష్, ఓరగంటి రవి, కందుకూరి రాజన్న, శేఖర్, రాజేందర్, నరేష్, రమేష్, రోహిత్, రాజేశం, మాజీ సర్పంచ్ శీలం రవి తదితరులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధి గ్రస్థులకు చేదోడువాదోడుగా నిలుద్దాం

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 23 :** టిబి వ్యాధి గ్రస్థులకు చేదోడువాదోడుగా నిలుద్దామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అన్నారు. స్వస్త్ నారీ – స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఏరియా హాస్పిటల్లో క్షయవ్యాది గ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ టివి రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రభుత్వం నుండి టివి మందులు ఉచితంగా అందిస్తున్నట్లే. రోగులకు సౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని,పేద రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తమవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ నిక్షయ మిత్రులుగా ముందుకు రావాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు,సామాజిక సేవకులు టిబి వ్యాధిగ్రస్తులకు చేయూతనివ్వాలని కోరారు.ఇప్పుడున్న రోగులతో పాటు భవిష్యత్తులో టిబి బారిన పడే వారికి కూడా చేదోడువాదోడుగా ఉండాలని ఆయన అన్నారు.జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోగులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఆకుల శ్రీనివాస్, ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావ్, కోరుట్ల అధ్యక్షుడు డాక్టర్ రేగొండ రాజేష్, వైద్యులు డాక్టర్ వినోద్, డాక్టర్ లక్ష్మి, డిపిఓ తులసి రవీందర్, సీసీ కుతుబొద్దిన్,సూపర్వైజర్ మంకిడి శ్రీనివాస్,డిపిపిఎం హరీష్, మల్లికార్జున్, టిబి ల్యాబ్ సూపర్వైజర్ రియాజ్, ఫార్మసీ ఆఫీసర్ ఉదయ్ ప్రసాద్, టిబి సూపర్వైజర్లు ఇమ్రాన్, ఆంజనేయులు, వారబ్బానీతో పాటు ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవచేతన సంచార పుస్తకాలయ ప్రదర్శన ప్రారంభం

**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 23 :** కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శనను సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పురపాలక సంఘం కమిషనర్ రవీందర్ గౌడ్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం ప్రపంచానికి మూలాధారం,జ్ఞానం,వ్యక్తిత్వ వికాసం,మంచి నడవడిక అన్నీ పుస్తకాల ద్వారానే లభిస్తాయని పేర్కొన్నారు.మొబైల్ ఫోన్లలో పరిమిత సమాచారం మాత్రమే లభిస్తుందని, కానీ పుస్తకాలు శాశ్వతంగా సంపూర్ణ విజ్ఞానం అందిస్తాయని గుర్తు చేశారు. నవచేతనవిజ్ఞానసమితి ప్రతి సంవత్సరం కోరుట్ల పట్టణానికి సంచార పుస్తకాలయాన్ని తీసుకువస్తూ, ప్రజలకు అవసరమైన పుస్తకాలు అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ప్రదర్శన ప్రత్యేకతలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సైన్స్,సాహిత్యం, బాలల కథలు,నవలలు,గణితం, ఆధ్యాత్మికం,పర్సనాలిటీ డెవలప్మెంట్, సాంకేతికత,సామాజిక విషయాలపై అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ ప్రదర్శన సెప్టెంబర్ 23 నుండి 26 వరకు కోరుట్ల పాత మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండనుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమలగంగాధర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,రాష్ట్ర,జిల్లా స్థాయి ప్రజాసంఘాల ప్రతినిధులు,పాత్రికేయులు, అధికారులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నవచేతన విజ్ఞాన సమితి తరపున సంచార పుస్తకాలయ ఇంచార్జి సి.హెచ్.గోపాలకృష్ణ,పి.శివకృష్ణ, ఎస్.స్వామి, ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ అలీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుంది

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా), సెప్టెంబర్ 23 :** ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవం అని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్, లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్. అరుణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ,ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ద్వారా దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు



నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్ధకం ఆసిడిటీ, బిపి కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధులను చూడడం జరిగిందని అన్నారు. ఆయుర్వేద ప్రాముఖ్యత ,వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, శరీరం పైన ఎలాంటి దుష్ప్రభావం చూపదని, ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్, వైద్యులు మహేష్, అమర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక,మారుతి , శిరీష ఫార్మాసిస్టు మేఘమాల లు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే బలమైన కుటుంబం

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 23 :** ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం నిర్మితమవుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలన్న ఉద్దేశంతో ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. నాడు డయాలసిస్ కొరకు కోరుట్ల ప్రజలు హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేదని, కానీ నేడు కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలోనే డయాలసిస్ సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే కోరుట్ల ప్రభుత్వాసుపత్రి 100 పడకలతో విస్తరించబడటం, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు జరగడం ముఖ్య ఘనత అని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా, మిషన్ భగీరథ వంటి పథకాలు తెలంగాణలో విజయవంతంగా అమలు అయ్యాకే దేశంలోని ఇతర రాష్ట్రాలు వాటిని అనుసరించాయని ఆయన తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య రక్షణ కోసం కెసిఆర్ ప్రభుత్వం అందించిన న్యూట్రిషన్ కిట్ ఇప్పుడు జనుల్లో లేకపోవడం వల్ల గర్భిణీలు సరైన పోషకాహారానికి నోచుకోవడం లేదని అభిప్రాయపడ్డారు. ఇకనైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కిట్ను తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు. తరువాత ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన బోర్ సంపు మరియు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఐమాన్‌లైటును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, డాక్టర్ మణిదీప్, డాక్టర్ తబుస్సుమ్, ధనుంజయ్, భూషణ్, జెస్సీ కుమారి, సీడీ పీఓ మణెమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు పిడుగు సందయ్య, గడికొప్పుల గోపాల్, అనంతస్వామి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 23 :** కార్మికులకు రావాల్సిన న్యాయమైన లాభాల వాటాను ఇవ్వకుండా మోసపూరిత లెక్కలు చూపించి కాంగ్రెస్ పార్టీ శ్రమ దోపిడీకి గురి చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం రామగుండం మున్సిపాలిటీ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూల్ బెల్ట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి లాభాల వాటాను ప్రకటించారని అన్నారు. దీనికి రాజకీయ రంగు పులిమి కార్మికుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆమె అన్నారు. ఆమె వెంట హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ కూడా ఉన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నిట్టూరి రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మరియు హెచ్ఎంఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోవాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 23 :** ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కరీంనగర్ రామ్‌నగర్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రదర్శనలో ఉంచిన ఆయుర్వేద ఔషధాలను, పలు రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించారు. ఇక్కడ యోగా కేంద్రంలో యోగాసనాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆసుపత్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ సహా ప్రభుత్వం నుంచి లభించే ఉచిత వైద్య సేవలు, ఔషధాల వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి అందజేస్తున్న సేవలను వివరంగా రోగులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవానికి మేలు చేసే యోగాసనాలను గురించి తెలియజేయాలన్నారు. ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, యునాని సీనియర్ మెడికల్ ఆఫీసర్ యసబ్ సుల్తానా, డి.పి.ఎం జి.ప్రవీణ్ కుమార్, ఆర్.నీరజ పాల్గొన్నారు.

**హైపటైటిస్ వ్యాక్సినేషన్ పరిశీలన**

వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న హైపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నేషనల్ వైరల్ హైపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా హైపటైటిస్ వ్యాధిగ్రస్తుల నుండి వైద్యులు, సిబ్బందికి వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలోనే పలు విభాగాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్.ఎం.ఓ నవీనా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత పాల్గొన్నారు.

# సనాతన ధర్మ రక్షకుడు బండి సంజయ్‌కుమార్



**-ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 23 :** సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ఎంతో కృషి చేస్తున్నారని, సనాతన ధర్మ రక్షకులుగా బండి సంజయ్ చరిత్రలో నిలిచిపోతారని ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి అన్నారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రాలతో పాటు వివిధ దేవతా స్తోత్రాలు పారాయణం చేస్తూ సవివరంగా అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని కాపాడడానికి సైనికులు, దేశభక్తులు ఎంత కష్టపడుతున్నారో అలాగే సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. రాజకీయాలే ముఖ్యమని భావించకుండా ధర్మాన్ని నిలబెట్టడానికి కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కూడా ధర్మాన్ని బండి సంజయ్ విడిచిపెట్టలేదని, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషికి అమ్మవార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇక్కడ శ్రీ మహాశక్తి దేవాలయాన్ని నిర్మించి ధర్మ రక్షణ కోసం బండి సంజయ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ దేవాలయాన్ని దర్శించడానికి ఎన్నో వేలమంది వస్తున్నారని, అమ్మవారి దీక్షనుచేపట్టడం, వివిధ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.

**పసుపు కొమ్ముల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు....**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున పసుపు కొమ్ముల అలంకరణలో, గాయత్రి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

**నేడు(బుధవారం) అమ్మవారికి శాకాంబరి అలంకరణ.**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాదుర్గ అమ్మవారు శాకంబరి అలంకరణలో, శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా అదనపు బ్రేకర్ల ఏర్పాటు

**-యామాపూర్, వేములకుర్తి లో పిడర్లకు బ్రేకర్ల ప్రారంభం**
**-జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (23) :** వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ తోపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా ఉండేందుకు అదనపు బ్రేకర్ల ఏర్పాటుచేసినట్లు జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామాపూర్, వేములకుర్తి గ్రామాలలోని 33/11 కెవి సబ్‌స్టేషన్ లలో పిడర్ల కు బ్రేకర్ లను స్థానిక అధికారులు, సిబ్బందితో కలిసి ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఎస్ ఈ సుదర్శనం మాట్లాడుతూ సబ్‌స్టేషన్ లలో రూ.20 లక్షలతో రెండుబ్రేకర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నమన్నారు. అన్ని సబ్‌స్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. రైతులు మోటారు పంపు సెట్లకు కెపాసిటర్లు బిగించుకొని ఓవర్ లోడ్, లో ఓల్టేజ్ సమస్యలు అధిగమించవచ్చని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా రక్షించుకోవచ్చని, అందుకు రైతులు సహకారం అందించాలని కోరారు. రైతులకు లోడు భారం ఉంటే సిబ్బందిని ఆశ్రయిస్తే మరో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం ఉన్నత అధికారులను విద్యుత్ సిబ్బంది శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ డిఈ మధుసూదన్, డిఈ ఎంఆర్ టి రవిందర్, ఎడిఎస్పియం అనిల్ కుమార్, ఇంచార్జి ఎడిఈ అమరెందర్, ఇబ్రహీంపట్నం ఏఈ సతీష్, సబ్ ఇంజనీర్, రాజేశ్, ఎస్ ఎల్ ఐ పుల్లురి సాంబమూర్తి, లైన్ మైన్ కోలిపాక రాజు, తంగళ్ల పెల్లి శ్యామ్, ఆపరేటర్ శ్రీధర్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్దం పూర్తి చేసుకున్న దుర్గామాత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 23 :** కమాన్‌పూర్ మండలం లోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ఆదర్శనగర్‌లో 11వ సంవత్సరం లోకి దుర్గామాత అడుగుపెట్టినట్లు దుర్గాభవాని జెమిని గౌడ్ తెలిపారు. గత 10 సంవత్సరాలు దుర్గామాతను పూజిస్తున్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. దుర్గామాత ప్రతి సంవత్సరం ఏర్పాటుకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జెమిని గౌడ్ దంపతులు ప్రత్యేకపూజలను దుర్గామాత వద్ద నిర్వహించారు. వీరితోపాటు ఆదర్శనగర్ చెందిన మహిళలు పూజలను నిర్వహించడం జరిగింది.